నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గురువారం 23, మే 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

## తునికాకు వ్యాపారులు,కాంట్రాక్టర్లతో సమావేశమైన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



# హై డ్రామా నడుమ ఆగిన చెరువు తవ్వకాలు

- తవ్వకాలు ఆపడానికి మీనమేషాలు లెక్క పెట్టిన రెవెన్యూ అధికారులు
- మైనింగ్ శాఖ అనుమతులు లేకుండానే తవ్వకాలు
- తప్పెవరిది? రెవెన్యూ అధికారులదా? ప్రైవేటు వ్యక్తులదా?



2 లో..



**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-** చర్ల మండల కేంద్రంలోని చెరువులో గత వారం రోజులుగా ఎటువంటి అనుమతులు లేకుండా జరుగుతున్న మట్టి తవ్వకాలు జిల్లా అధికారుల చొరవతో బుధవారం నిలిపివేశారు.మంగళ, బుధవారాలు చర్ల రెవెన్యూ కార్యాలయంలో ఆయిల్ బంక్ ఏరియా స్థానికులు రెవెన్యూ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేసినట్టుగా తిరిగినా ఫలితం లేకపోవడంతో చేసేదేమీ లేక సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినట్టు స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే తవ్వకాలు ఆపివేయాలని ఆదేశాలు ఇచ్చినట్లుగా సమాచారం.

## అంటు వ్యాధులు రాకుండ ముందు జాగ్రత్తలు పాటించాలి

-సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు.
- భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్.



2 లో..

**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్):-**
ఏజన్సీ ప్రాంత మారుమూల గ్రామాలలో వచ్చే వర్షాకాలం సీజన్ నేపథ్యంలో గిరిజన కుటుంబాలు వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్య శాఖ వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ ఆదేశించారు. మారుమూల గ్రామాల ఆదివాసి ప్రజలు అంటు వ్యాధులు రాకుండ ప్రతిరోజు తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగవలెనని, గిరిజన గ్రామాలలో ఆదివాసి గిరిజనులకు ఆరోగ్యం పట్ల అవేర్నెస్ కల్పించాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు..

## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును సద్వినియోగపరుచుకోవాలి

–జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

2 లో..



# అమలు కాని హామీలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసింది

- వడ్లు కొనే దిక్కు లేక రైతులు ఆందోళన చెందుతున్నారు
- ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయి
- పట్టభద్రులు ఏనుగుల రాకేష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
- అశ్వరావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు

2 లో..



# విరిగిపడిన భారీ చెట్లను రోడ్డుపై నుంచి తొలగించి ప్రయాణికుల రూట్ క్లియర్ చేసిన.. కాకా రమేష్ సైన్యం..





దమ్మపేట సూర్య ( మేజర్ న్యూస్ )– సోమవారం రాత్రి వీచిన గాలి దుమారం వర్షం కారణంగా ఆర్లపెంట శివారులోని అటవీ ప్రాంతంలో భారీ చెట్లు విరిగి రోడ్డుపై అడ్డంగా పడి ఉండడంతో రోడ్డుపై వెళ్తున్న వాహనాలకు సుమారు నాలుగు గంటల పాటు అంతరాయం ఏర్పడింది వాహనాలు భారీగా ఆగి ఉండటంతో ప్రయాణికులు పలు ఇబ్బందులను ఎదుర్కొన్నారు ఈ క్రమంలోనే మండల పరిధిలోని లంకాలపల్లి గ్రామానికి చెందిన వంశి అనే యువకుడు మణుగూరు వెళ్లడానికి బయలుదేరడంతో సుమారు రెండు కిలోమీటర్లు వాహనాలు ఆగి ఉండటం చూసి మిగతా ప్రయాణికులను విషయం అడిగి తెలుసుకున్నాడు అనంతరం వెనక్కి వచ్చి అంకంపాలెం గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, స్నేహశీలి, జారే యువసైన్యం భాద్యుడు, కాకా రమేష్ ను కలసి విషయం వివరించాడు రాత్రి 11 గంటల సమయంలో ఆయన మిత్రులతో కలిసి చెట్లు విరిగిపడి ఉన్న ప్రదేశానికి చేరుకొని సుమారు నాలుగు గంటల పాటు శ్రమించి గొడ్డళ్ళతో, అడ్డంగా పడి ఉన్న చెట్లను తొలగించి తెల్లవారుజాము వరకు రోడ్డుకు ఇరువైపులా చెట్లను తొలగించే పనిలోనే నిమగ్నమై ఆయన స్నేహితుల సహాయ సహకారాలతో ప్రయాణికులకు అంతరాయంగా ఏర్పడిన చెట్లను తొలగించి నిలిచి ఉన్న వాహనాల ట్రాఫిక్ ను క్లియర్ చేసి పలువురి అభినందనలు అందుకున్నారు అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ పేరిట జారే సైన్యం ఏర్పాటు చేసి ఆ ప్రాంతంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా అక్కున చేర్చుకొని వారికి తోచిన సహాయ సహకారాలను అందించడం జారే యువ సైన్యం నాయకుడు కాకా రమేష్, ఆయన తోటి మిత్రులకు ప్రజల ఆదర అభిమానాలు మెండుగా చేరువవుతున్నాయి.

# అగ్ని బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా







**– బాధిత కుటుంబానికి**
**ర్థిక సాయం చేసిన మెచ్చా**
**– మండలంలో పలు కుటుంబాలను**
**పరామర్శించిన మెచ్చా**

చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–ఇటీవల విద్యుత్ షాక్ తో దగ్ధమైన ఇంటిని అశ్వరావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు సందర్శించి బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేశారు. బుధవారం మండల పరిధిలోని తిప్పనపల్లి గ్రామపంచాయతీ మహమ్మద్ నగర్ గ్రామంలో ఇటీవల విద్యుత్ షాక్ తో ఇల్లు దగ్ధమైన విషయాన్ని తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు మహమ్మద్ నగర్ వెళ్లి దగ్ధమైన ఇంటిని పరిశీలించారు. అనంతరం అగ్ని బాధ్యత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేసి అన్ని విధాలు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అక్కడ నుంచే తహసిల్దార్ కు ఫోన్ చేసి బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి రావాల్సిన ఆర్థిక సహాయాన్ని తక్షణమే విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అక్కడి నుంచి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆంధ్రప్రభ రిపోర్టర్ తల్లి మునగాల కనకదుర్గ (85) ఇంటికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కోటా చారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అక్కడి నుంచి మంగళవారం మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సాబీర్ హుస్సేన్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అక్కడి నుంచి రావికంపాడు గ్రామంలో ఇటీవల మృతి చెందిన రంగిశెట్టి భద్రం (50) ఇంటికి వెళ్లి భద్రం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యుల పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను నమ్ముకున్న నాయకులు, కార్యకర్తల, కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు (బాబు), జిల్లా నాయకులు మేడా మోహన్ రావు, మండల నాయకులు నరుకుళ్ళ సత్యనారాయణ, నరుకుళ్ళ వాసు, చాపలమడుగు రామరాజు, నరుకుళ్ళ అప్పాజీ, గాదె లింగయ్య, సూర వెంకటేశ్వర్లు, భూపతి రమేష్, కొండా, అంచ కృష్ణ, పాండ్ల అంజనరావు, చిన్నం రామకృష్ణ, బీరకాయల వెంకటేశ్వర్లు, మల్లేష్, ప్రవీణ్ ప్రకాష్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు

# ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం తెలంగాణ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి




ఇల్లందు సూర్య )మేజర్ న్యూస్ )–జూన్ 9న కొత్తగూడెంలో జరిగే ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం )ఏఐ టిఎఫ్) తెలంగాణ రాష్ట్ర సదస్సుకు ఆదివాసీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటిఎఫ్ జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం, కమిటీ సభ్యులు స్వర్ణపాక నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక గోవింద్ సెంటర్ పెన్షనర్ల భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆదివాసీలు దోపిడి, అణిచివేత, పీడనలకు గురై ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాలలో వెనక పడ్డారని అన్నారు. ఏజెన్సీలోని ఆదివాసి చట్టాలను రద్దుచేసి నూతన ఆటవి సంరక్షణ నియామకాలు తీసుకొచ్చి ఖనిజ సంపాదనను కార్పొరేట్ కంపెనీలకు దోచి పెట్టేందుకు పాలకులు కుట్ర చేస్తున్నారని వారు విమర్శించారు. అందులో భాగంగానే ఆదివాసీలపై దాడులు, దౌర్జన్యాలు కొనసాగిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మూలవాసుల అధికారుల మౌలిక స్వరూపం వాటి ఆధారాలు సూచిస్తూ దిలీప్ సింగ్ బూర్య అధ్యక్షతన ఉన్నతస్థాయి కమిటీల నిపుణుల బృందం 1995 జనవరిలో సమర్పించిన నివేదికను ఆధారం చేసుకుని కమిటీ సూచనల లోని ప్రధానమైన స్వయం పాలన వ్యవస్థను ఏర్పాటు చేయాలని, కానీ ఈ విషయాలన్నింటినీ పాలకులు పక్కన పెట్టారని వారు విమర్శించారు. ప్రభుత్వం చేపట్టిన భారీ ప్రాజెక్టుల మూలంగా లక్షలాదిమంది ఆదివాసీలు నిర్వాసితులు అవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఫాసిస్ట్, మతోన్మాద బిజెపి ప్రభుత్వం ఆదివాసీల మధ్య వైశమ్యాలను రెచ్చగొడుతూ మరణ హోమాన్ని సృష్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివాసి హక్కుల కోసం పోరాడిన కొమరం భీమ్, రాంజీ గోండు, సోయం గంగులు, బిర్స ముండా, సమ్మక్క సారక్క, బాటన్న, లింగన్న లాంటి ఎందరో ఆదివాసీ నాయకులు తమ ప్రాణాలను అర్పించారని వారు అన్నారు. ఈ తరుణంలో ఆదివాసీల అందరిని ఐక్యం చేసేందుకు జాతీయస్థాయిలో ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం ఆధ్వర్యంలో కొత్తగూడెం నందు జూన్ 9న రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు ఈసం కృష్ణ చింత ఉదయ్ చింత రజిత పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుకకు మద్దతు ఇవ్వండి- మాజీ ఎమ్మెల్యే.

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–ఖమ్మం– నల్గొండ– వరంగల్ పట్టుబద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుకకు మద్దతు ఇవ్వాలని అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు మామిళ్ళపల్లి లక్ష్మణరావు ఇంటి వద్ద మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో అభ్యర్థుల గుణగణాలను చూసి ఓటు వేయాలని పట్టుబద్దులను కోరారు. ఇంజనీరింగ్ లో గోల్డ్ మెడల్– విద్యావంతుడైన బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కెసిఆర్ ప్రభుత్వం సుమారు 24 లక్షల ఉద్యోగాలు ఇచ్చాయని ఇటీవల అసెంబ్లీ ఎన్నికల ముందు కేసీఆర్ ప్రభుత్వం 30 వేల ఉద్యోగాలు కల్పించిందని ఎన్నికల కోడ్ రావడంతో నియామక పత్రాలు ఇవ్వలేదని అధికారం చేపట్టిన కాంగ్రెస్ నియమక పత్రాలు అందించి ఉద్యోగాలని వారి ఇచ్చినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. పట్టుబద్రులు ఆలోచించి ప్రశ్నించే గొంతుకకు మద్దతు తెలిపి బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని అభ్యర్థించారు. ఎన్నికల్లో కార్యకర్తలు అవలంబించాల్సిన కార్యచరణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మామిళ్ళపల్లి రామారావు, బిఆర్ఎస్ నాయకులు కొత్తూరు వెంకటేశ్వర్లు, వీరబోయిన వెంకటేశ్వర్లు, అప్పారావు, పెద్ద గౌండ్ల పుల్లారావు, బోయినపల్లి గోపీనాథ్,సడియం వెంకటేశ్వర్లు, ప్రసాద్, అచ్చన రామకృష్ణ, వాడే రాంబాబు, కార్యకర్తలను తదితరులు పాల్గొన్నారు.



# నిస్వార్థ ప్రజా సేవకుడు కామ్రేడ్ పర్సా సత్యనారాయణ



ం

భద్రాచలం సూర్య( మేజర్ న్యూస్):-నిస్వార్థ ప్రజా సేవకుడు కామ్రేడ్ పర్స సత్యనారాయణ అని ఆయన మార్గంలోని కార్మిక, ప్రజా ఉద్యమాలు నిర్మించాలని సిఐటియు నాయకులు బండారు శరత్ బాబు, ఎం వి ఎస్ నారాయణ లు పిలుపునిచ్చారు. కార్మిక ఉద్యమ నిర్మాత స్వాతంత్రపోరాట యోధుడు అమర జీవీ కామ్రేడ్ పర్స సత్యనారాయణ 8వ వర్ధంతి సభ సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వై.వెంకట రామారావు అధ్యక్షతన జరిగింది. కామ్రేడ్ పర్సా సత్యనారాయణ చిత్రపటానికి సిఐటియు సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ పర్స సత్యనారాయణ తన ఉద్యోగానికి సైతం రాజీనామా చేసి కార్మిక ఉద్యమ నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషించారని అన్నారు. కామ్రేడ్ పరస సత్యనారాయణ ఉద్యమంలో పనిచేస్తున్న కార్మికుల పట్ల, కార్యకర్తల పట్ల శ్రద్ధ వహించే వారిని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కార్మిక ఉద్యమాన్ని నిర్మించడంలో కామ్రేడ్ పర్సా సత్యనారాయణ తనదైన ముద్రవేశారని అన్నారు. కామ్రేడ్ పర్స సత్యనారాయణ కార్మికుల సమస్యల పట్ల పూర్తి అధ్యయనం నిర్వహించే వారిని అన్నారు. కామ్రేడ్ పర్సా ధన్యజీవి అని, ఆదర్శ జీవి అని ఆయన మార్గంలోని కార్మిక ప్రజా ఉద్యమాలు నిర్మించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గడ్డం స్వామి, మురళీకృష్ణ, ముత్తయ్య, చెన్నుపాటి హమాలీ నాయకులు సాయి, మాస్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

## సోలార్ పవర్ ప్లాంట్ లో వార్షిక తనిఖీ







ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి కాలరీస్ సంస్థ నిర్వహిస్తున్న 39 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ను ప్రభుత్వం ప్రధాన ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు బృందం మంగళవారం సాయంత్రం తనిఖీ చేశారు. అనంతరం సోలార్ పవర్ ప్లాంట్ ద్వారా రోజువారి విద్యుత్ ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్షిక తనిఖీలలో భాగంగా ఈ 39 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ను తనిఖీ చేయడం జరిగిందని, సకాలంలో పరికరాల పనితీరును పరీక్షించుకోవాలని,?కాల అనుగుణమైన పరీక్షలు నిర్వహించి పరికరాల పనితీరును మెరుగుపరుచుకోవాలని, సంబంధిత అధికారులకు కొన్ని సలహాలు సూచనలు చేశారు. తదుపరి వారిని ఏరియా జిఎం జాన్ ఆనంద్ శాలువాతో సత్కరించి, పూల మొక్కను అందజేశారు.ఈ కార్యక్రమంలో కిషోర్ కుమార్ (ఎఈ), ఏరియా ఇంజనీర్ నరసింహారాజు, డిజిఎం వర్క్ షాప్ విజయ శేఖర్ బాబు, డిజిఎం పర్సనల్ జి.వి మోహన్ రావు, సోలార్ ఇంజనీర్ వీరనాయక్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం తెలంగాణ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

– ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం.




ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్ )- జూన్ 9న కొత్తగూడెంలో జరిగే ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం తెలంగాణ రాష్ట్ర సదస్సుకు ఆదివాసులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం, జాతీయ కమిటీ సభ్యులు సువర్ణపాక నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం గోవింద్ సెంటర్ లోని పెన్షనర్ల భవనంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదివాసీలు దోపిడి అణచివేత పీడనలకు గురై ఆర్థిక రాజకీయ సామాజిక రంగాలలో వెనుక పడ్డారని అన్నారు. ఏజెన్సీలోని ఆదివాసి చట్టాలను రద్దుచేసి నూతన అటవీ సంరక్షణ నియమాలు తీసుకొచ్చి ఖనిజ సంపదను, కార్పొరేట్ కంపెనీలకు దోచి పెట్టేందుకు బిజెపి ప్రభుత్వ పాలకులు కుట్ర చేస్తున్నారని విమర్శించారు.ఆదివాసీలపై దాడులు దౌర్జన్యాలను కొనసాగిస్తున్నారని తెలిపారు. మూలవాసుల అధికారాల మౌలిక స్వరూపం వాటి ఆధారాలు సూచిస్తూ దిలీప్ సింగ్ బూర్యా అధ్యక్షతన ఉన్నత స్థాయి కమిటీల నిపుణుల బృందం 1995 జనవరిలో సమర్పించిన నివేదికను ఆధారం చేసుకొని కమిటీ సూచనలలోని ప్రధానమైన స్వయం పాలన వ్యవస్థను ఏర్పాటు చేయాలని చెప్పిన విషయాన్ని పాలకులు పక్కన పెట్టారని విమర్శించారు. ప్రభుత్వం చేపట్టిన భారీ ప్రాజెక్టుల మూలంగా లక్షలాది మంది ఆదివాసీలు నిర్వాసితులు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాసిస్టు మతవాద బిజెపి ప్రభుత్వం ఆదివాసీల మధ్య వైశ్యామ్యాలను రెచ్చగొడుతూ మానవ హోమం సృష్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివాసి హక్కుల కోసం పోరాడిన కొమరం భీమ్, రాంజీ గోండు, సోయం గంగులు, బిరియాముండా, సమ్మక్క, సారక్క, బాటన్న, లింగన్న లాంటి ఎందరో ఆదివాసి నాయకులు తమ ప్రాణాలను అర్పించారని అన్నారు. ఈ తరుణంలో ఆదివాసులందరినీ ఐక్యం చేసేందుకు జాతీయస్థాయిలో ఆల్ ఇండియా ట్రైబల్ ఫారం ఆధ్వర్యంలో కొత్తగూడెంలో జూన్ 9న రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఈసం కృష్ణ, చింత ఉదయ్, చింత రజిత తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో మూడు పశువులు మృతి

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-టేకులపల్లి మండలంలోని బొమ్మనపల్లి



విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ ఘూతకంతో మూడు పశువులు మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. బాధితుల వివరాల ప్రకారం. టేకులపల్లి మండలంలోని బిల్లుడు తండా పంచాయతీకి చెందిన అజ్మీర సురేష్ ,భూక్య భీమా, ఆంగోత్ సోమ లకు చెందిన మూడు పశువులు ఉదయం మేతకు వెళ్లినట్లు తెలిపారు. మంగళవారం సాయంత్రం కురిసిన వర్షానికి 11కె.వి కి సంబంధించిన తీగ తెగిపడి నేలపై ఉండడంతో మేతకు వెళ్లిన పశు వులు విద్యుత్ ఘాతానికి మృతి చెందాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఖరీఫ్ సీజన్ మొదలవుతుందని ఈ తరుణంలో తమ ఎడ్లు మృతి చెందడం ,తమ కుటుంబానికి తీరని నష్టమని వాపోయారు. ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం వెంటనే చెల్లించాలని బాధితులు విజ్ఞప్తి చేశారు.

## దమ్మపేటలో రెండు కేజీల గంజాయి పట్టివేత..వ్యక్తి పై కేసు నమోదు, ద్విచక్ర వాహనం స్వాధీనం..

దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) -మండల పరిధిలోని గోపాలపురం క్రాస్ రోడ్డు ద్విచక్ర వాహనం పై తీసుకెళ్లుతున్న ఒక వ్యక్తి వద్ద రెండు కేజీల గంజాయిని గుర్తించి స్వాధీన పరుచుకున్నట్లు స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి బుధవారం తెలిపారు ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఆయన తెలియజేస్తూ గోపాలపురం స్టేజి వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న నేపథ్యంలో మండల పరిధిలోని చిల్లగుంపు గ్రామానికి చెందిన కొయ్యల సత్తిబాబు అనే వ్యక్తి తన పల్సర్ ద్విచక్ర వాహనంపై సుమారు 50 వేల రూపాయలు విలువచేసే రెండు కేజీల గంజాయిని వాహనాల తనిఖీలలో గుర్తించామని ఆయన తెలిపారు ఈ క్రమంలో లభ్యమైన గంజాయిని, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనపరచుకొని సత్తిబాబు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.





## అకాల వర్షాలతో వచ్చే వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

.. వైద్యాధికారి ప్రియాంక..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలకు వాతావరణంలో పెను మార్పుల కారణంగా వ్యాధులు నీరు- గాలి- దోమల ద్వారా వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రియాంక సూచించారు. బుధవారం ఆమె అకాల వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల ప్రజలు నీరు కలుషితం అవడం వలన అనేక వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున కాచి చల్లార్చిన మంచినీటిని తీసుకోవాలని, మురుగనీటిలో దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున ఇంటి పరిసరాల్లో నీటి నిలువలు లేకుండా చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో ఎవరికైనా జ్వరం, దగ్గు, జలుబు, ఒళ్ళు నొప్పులు, చర్మ వ్యాధులు లాంటి లక్షణాలు ఉంటే ప్రభుత్వ వైద్యులను సంప్రదించి రక్త పరీక్షలు చేయించుకొని ఔషధాలను తీసుకోవాలని, వైద్యుల సలహాలు సూచనలు పాటించాలని కోరారు.

సూర్య
www.suryaa.com
గురువారం 23, మే 2024

# అంతా తానై





**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్.....**

ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అంతా తానే అనే విధంగా ఉపాధి హామీ కూలీలకు ఉపాధి హామీ పనికి వచ్చిన రాకపోయినా వారికి హాజరు వేయడం విశేషం మండలంలోని ముత్యాల గూడెం గ్రామంలో ఉపాధి హామీ పనిలో అవినీతి జరిగినట్లుగా బుధవారం నాడు ప్రజలు ఉపాధి హామీ పని వద్ద బహిరంగంగా చర్చించుకున్నారు గత కొన్ని నెలలు గా ఉపాధి హామీ పనులను గ్రామానికి చెందిన ఓ మేట్ నిర్వహిస్తుండగా అట్టి పనుల ఎడల ఎలా నిర్వహిస్తున్నారు హాజరు శాతం ఎలా ఉంది అనే విషయాలను ముత్యాల గూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి పట్టించుకోకపోవడం వలన ఇదంతా జరిగిందని ఉపాధి హామీ పని చేసిన కూలీల నుండి ఆరోపణలు వస్తున్నాయి సుమారు 50 మందికి నాలుగు వారాలుగా పని చేయకుండానే హాజరేయగ అక్రమంగా వచ్చిన డబ్బులను ఉపాధి హామీ కార్డు హెూల్డర్. పంచాయతీ కార్యదర్శి .హాజరు వేసిన వ్యక్తి .మూడు భాగాలుగా పంచుకుంటున్నారు అని ఆరోపణలు వస్తున్నాయి పనిచేయకుండానే హాజరు ఎందుకేసారని జనం ఆగ్రహంతో చర్చించుకుంటున్నారు గ్రామంలో జరిగిన ఉపాధి హామీ అవినీతిపై కొందరు ఏపీఓకు సమాచారం ఇవ్వగా తాను గత కొన్ని వారాల క్రితం జరిగిన మస్టర్లను తీసుకొని వచ్చి బుధవారం నాడు పని జరుగుతున్న ప్రదేశమైన రేగులకుంట చెరువు వద్ద ప్రజల సమక్షంలో చదవగా పనిచేయని వారి పేర్లు వచ్చినప్పుడు పనికి హాజరైన ప్రజలు ఎవరు సమాధానం ఇవ్వకపోవడంతో ఏపీవో ఎంక్వైరీ కమిటీ ద్వారా దీన్ని వెలికి తీయాలని పంచాయతీ కార్యదర్శి కి సూచించారు .కార్యదర్శి కనుసన్నాల్లోనే పనిచేయని వారికి హాజరు

గత మూడు నెలల కు పై బడి జరుగుతున్న ఉపాధి హామీ పని హాజరు రిజిస్టర్ ను పంచాయతీ కార్యదర్శి పరిశీలించకుండా 8 వారాల పైబడి పని ప్రదేశం వైపు కూడా తొంగి చూడలేదని విమర్శలు ఉపాధి హామీ పని చేసే వారి నుండి వినిపిస్తున్నాయి .అందుకే పని చేయని వారికి హాజరు కార్యదర్శి కనుసన్నాల్లో నే జరిగి ఉంటుందని జనం బహిరంగంగా చర్చించుకుంటున్నారు. జిల్లా స్థాయి అధికారులు ఈ అవినీతి అక్రమాలకు నిర్లక్ష్యానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.ఏపీవో అప్పారావు వివరణ. ముత్యాల గూడెం ఉపాధి హామీ పని వద్ద గతంలో చేసిన పని మస్టర్లను పరిశీలించి కొందరి పేర్లను పిలువగా ఆ పేరు వారు అక్కడ లేరని దానికి సంబంధించిన పని చేశారా లేదా అని పనికి వచ్చిన వారిని అడిగితే ఎటువంటి సమాధానం చెప్పలేదని తెలిపారు. ఇంకా పనిచేయకుండా చాలామందికి హాజరవేశారన్న ఉపాధి హామీ పని చేసిన కూలీల ఆరోపణపై ఐదుగురితో కమిటీ వేశారని ఆ కమిటీ వారు తేల్చిన వివరాలను బట్టి తదుపరి విషయాలు మాట్లాడతామని ఒకవేళ పనిచేయని వారికి హాజరువేసినట్లు నిరూపణ అయితే ప్రభుత్వ నిబంధనల కనుగునంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# లోక్ సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు కు అన్ని ఏర్పాట్లు పూర్తి..



**రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వి పి గౌతమ్**

ఖమ్మం, సూర్య బ్యూరో మే 22: లోకసభ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు చేసినట్లు ఖమ్మం లోకసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. లోకసభ ఓట్ల లెక్కింపు ను ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. లోకసభ నియోజకవర్గ పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్ల 7, పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపుకు ఒకటి, మొత్తం 8 హాళ్లు ఏర్పాటుచేసినట్లు, ఒక్కో హాల్లో 14 టేబుళ్ల చొప్పున, ఒక్క ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ లో 355 పోలింగ్ కేంద్రాలు వున్నందున అక్కడ 18 టేబుళ్లు ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. పోటీచేసిన అభ్యర్థులు 117 మంది ఏజెంట్ల ను నియమించవచ్చుని, ఏజెంట్ల వివరాలు ఫారం 18 లో సమర్పించాలని ఆయన అన్నారు. ఏజెంట్ల వివరాలు గురువారం సాయంత్రం లోగా సమర్పించాలన్నారు. జూన్ 4 న ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం అవుతుందని, ఉదయం 5 గంటలకు ఇవిఎం స్ట్రాంగ్ రూంలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, పోటీ అభ్యర్థుల సమక్షంలో తెరవడం జరుగుతుందని ఆయన అన్నారు. పోటీ అభ్యర్థులు, చీఫ్ ఏజంట్లు సమయానికికౌంటింగ్ కేంద్రానికి చేరాలన్నారు. కౌంటింగ్ ఏజెంట్లు ఉదయం 6.30 గంటలకల్లా కౌంటింగ్ కేంద్రానికి చేరాలన్నారు. ఏజెంట్లు పాసుల కొరకు 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు ఇవ్వాలన్నారు. కౌంటింగ్ కేంద్రం లోకి మొబైల్ ఫోన్ల అనుమతి లేదని ఆయన అన్నారు. ఈ నెల 13న పోలింగ్ అనంతరం ఇవిఎం యంత్రాలను శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ కు తరలించి, 3 అంచెల పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు స్ట్రాంగ్ రూంలను సందర్శించవచ్చని ఆయన అన్నారు. వరంగల్-ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నెల 27 న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరగనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 83879 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదైనట్లు, జిల్లా వ్యాప్తంగా 118 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేసినట్లు, పోలింగ్ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరగనున్నట్లు ఆయన అన్నారు. బ్యాలెట్ పేపర్ల ద్వారా పోలింగ్ జరుగుతుందని, పోలింగ్ కొరకు రిజర్వ్ తో సహా 129 బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. 15 సెక్టార్ లు ఏర్పాటుచేసి, తహశీల్దార్లను సెక్టార్ అధికారులుగా నియమించినట్లు ఆయన అన్నారు. ఈ నెల 26న ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఏర్పాటుచేయనున్నట్లు, పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులు నల్గొండ లోని స్ట్రాంగ్ రూంకు పంపనున్నట్లు, కౌంటింగ్ జూన్ 5 న నల్గొండలో జరగనున్నట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక బరిలో 52 మంది అభ్యర్థులు, నోటా తో కలుపుకుని 53 ఉన్నట్లు, ప్రాధాన్యత క్రమంగా తమ ఓటును వేయాల్సి ఉంటుందని, ఓటు వేయాల్సిన ప్రక్రియపై కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు, పోటీ అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం



ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ :- మండల పరిధిలోని మీనవోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బుధవారం ఆలయ అర్చకులు కాశావఝుల. రాము, సత్యనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవంను ఐదుగురు దంపతులచే వేదమంత్రాలు నడుమున అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రాము మాట్లాడుతూ నరసింహవతారము, శ్రీ నారసింహుడు, నరసింహవతారము, నృసింహవతారం, నరహరి, నరసింహుడు, ఇవన్నీ శ్రీమహావిష్ణువు నాలుగో అవతారాన్ని వర్ణించే నామములు. హిందూ పురాణాల ప్రకారం త్రిమూర్తుల్లో విష్ణువు లోకపాలకుడు,సాధు పరిరక్షణ కొరకు,దుష్టశిక్షణ కొరకు, ఆయన ఎన్నో అవతారాల్లో యుగయుగాన అవతరిస్తాడు.అలాంటి అవతారాలలో 21 ముఖ్య అవతారాలను ఏకవిశంతి అవతారములు అని, వీటిలో అతి ముఖ్యమైన 10 అవతారాలను దశావతారాలు అంటారని, ఈ దశావతారాలలో నాలుగో అవతారాము నారసింహవతారం మహాలక్ష్మిని సంబోధించే శ్రీ పదాన్ని చేర్చి శ్రీ నారసింహుడని స్మరిస్తారని అన్నారు. అనంతరం వచ్చిన భక్తులకు తీర్థ,ప్రసాదాలతో పాటు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఎన్నికల కు సంబంధించి వీడియో కాన్ఫరెన్స్

**ఖమ్మం, సూర్య బ్యూరో మే 22:**



రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ బుధవారం హైదరాబాద్ నుండి వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల ఏర్పాట్లపై ఉప ఎన్నికలు జరిగే 12 జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అదనపు కలెక్టర్లు, ఏఆర్ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికకు సంబంధించి ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో సిఇఓ సమీక్షించారు. నూతన కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికను ఆషామాషీగా తీసుకోవద్దని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఉద్యోగులకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని, ఎన్నికలలో ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం సరఫరా చేసిన వైలెట్ కలర్ స్కెచ్ పెన్, ఇండెలిబుల్ ఇంకులు మాత్రమే వినియోగించాలని తెలిపారు. ఇటీవల పార్లమెంట్ ఎన్నికలు ముగిసినందున ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటరు ఎడమ చేయి మధ్య వేలుకు ఇండెలిబుల్ ఇంక్ మార్కు చేయాలని, ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థుల జాబితాను ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బయట ప్రదర్శించాలని, అదేవిధంగా ఓటర్లు ఓటు ఎలా వేయాలో ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద ఫ్లెక్సీని ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జడ్పి సి.ఇ.ఓ. వినోద్, డిఆర్డిఓ సన్యాసయ్య, ఆర్డీవోలు జి. గణేష్, ఎల్. రాజేందర్, కలెక్షరేట్ ఎ.ఓ. అరుణ, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, మదన్ గోపాల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రశ్నించే గొంతుకను గెలిపించుకుందాం

**- ఎంఎల్ఏ డా. మట్టా రాగమయి**
**నేను ప్రజా సమస్యలపై కొట్లాడి జైలు కెళ్తే..సారా దందాలో కె.సి.ఆర్ కూతురు జైలు కెళ్ళింది**
**- ఎం.ఎల్.సి అభ్యర్థి తీన్మార్ మల్లన్న**
**నీతి నిజాయితీ కలిగిన అభ్యర్థి మల్లన్న**
**రాష్ట్ర నాయకుడు డా. మట్టా దయానంద్**









సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్
ఈనెల 27న జరిగే ఎం.ఎల్.సి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న ఎంఎల్ సి అభ్యర్థి, ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు సత్తుపల్లి శాసన సభ్యురాలు డా. మట్ట రాఘమయి. బుధవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో జరిగిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో రాష్ట్ర నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న తో కలిసి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మల్లన్న వ్యక్తి కాదని, ఒక శక్తి అని. నిజాలను నిర్భయంగా బయటపెట్టిన తీన్మార్ మల్లన్న లాంటి వ్యక్తులను గెలిపించుకుంటే, ప్రశ్నించే గొంతుకులకు ప్రాణం పోసిన వారమవుతామన్నారు. గత బి ఆర్ ఎస్ పార్టీ అరాచకాలను ,అవినీతిని ఎండగట్టిన మొట్టమొదటి వ్యక్తి తీన్మార్ మల్లన్న అని కొనియాడారు. ఉపాధ్యాయులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, రైతులు ,ప్రజలు ఇలా ప్రతి ఒక్కరి సమస్యలు తెలిసిన గొప్ప వ్యక్తి మల్లన్న అని, గత 30 ఏళ్లుగా ఆయన అలుపెరగని పోరాటం చేస్తున్నాడన్నారు. గతంలో జరిగిన పట్టభద్రుల ఎన్నికలలో తన అధికార , ధనబలంతో పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలిచారని ఏనాడు పట్టభద్రుల సమస్యలు పట్టించుకోలేదని విమర్శించారు. రానున్న ఎన్నికలలో తీన్మార్ మల్లన్న అఖండ మెజారిటీతో గెలిపిద్దామని పిలుపునిచ్చారు. రాష్ట్ర నాయకుడు మట్టా దయానంద్ విజయ్ కుమార్ మాట్లాడుతూ నీతి, నిజాయితీగా ఉంటూ, నిజాలను నిర్భయంగా బయటపెట్టి సామాన్యుల పక్షాన నిలిచే తీన్మార్ మల్లన్న గత ప్రభుత్వ%శీ% వందల కేసులతో భయభ్రాంతులకు గురిచేసి, వేధించిందన్నారు. అయినా వెరవకుండా నిజం పక్షాన నిలబడిన వ్యక్తి తీన్మార్ మల్లన్నని ఆయనను భారీ మెజారిటీతో గెలిపిద్దామన్నారు. ఎం ఎల్ సి అభ్యర్థి తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ గత ఎం ఎల్ సి ఎన్నికలలో అధికార బీఆర్ఎస్ పార్టీ అధికార బలంతో అక్రమాలు చేసి గెలిచిందని, అది సక్రమమైన గెలుపు కాదన్నారు. ప్రతిసారి సెంటిమెంట్ ,బోగస్ ఓట్లతోనే గెలిచింది తప్ప నీతి నిజాయితీగా పట్టభద్రుల మనసు గెలవలేదన్నారు. అక్రమంగా గెలిచిన పల్లా రాజేశ్వర్ రెడ్డి సైతం పట్టభద్రులను నడిరోడ్డులో వదిలి వెళ్లిపోయారని. ఆయన తీరుతోనే ఉప ఎన్నిక వచ్చిందని సూచించారు. కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసే బిజెపి అభ్యర్థి మనకు వద్దని, పట్టభద్రులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. గత కేంద్ర ప్రభుత్వం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని, రాష్ట్ర ప్రభుత్వం 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగులను మభ్యపెట్టి కాలాన్ని వెల్లదీశాయని విమర్శించారు. ఉద్యోగులకు జీతాలు సకాలంలో ఇవ్వాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కల్పించాలని ప్రశ్నించినందుకు నాపై అక్రమ కేసులు పెట్టారని, నన్ను ,నా బిడ్డల్ని, నా కుటుంబాన్ని ఏడిపించాడన్నారు. నేను ప్రజా సమస్యల మీద కొట్లాడి జైలుకు వెళితే, నీ బిడ్డ సారా దందా చేసి జైలుకెళ్ళిందని ,ఎవరు మంచోళ్ళు ప్రజలకు తెలుసని, ప్రజాక్షేత్రంలో ఓటమి చె%శీ%ది కూడా ప్రజలపై అయ్యా, కొడుకులు నిందలు వేయడం సిగ్గుచేటన్నారు. వరస ఓటములు వస్తున్న అయ్యా, కొడుకులు అహంకారం అనగలేదని, పట్టభద్రుల ఎన్నికలతో వారి రాజకీయ భవిష్యత్ సమాధి కాబోతుందన్నారు. ఈనెల 27న జరిగే ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు రెండో నెంబర్ పై వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘు రామ్ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్,మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజల రాణి, కౌన్సిలర్లు పద్మజ్యోతి, గ్రాండ్ మౌలాలి, కంటే నాగలక్ష్మి, నాగుల్ మీరా, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, ఇమ్మనేని ప్రసాద్, దొడ్డా.శ్రీనివాసరావు, నరుకుల్ల అప్పారావు, గాదే చెన్నారావు, శివ వేణు, వసుమర్తి చందర్ రావు, చింతలపాటి సత్యనారాయణ, మందపాటి ముత్తారెడ్డి, వినుకొండ కృష్ణ, మలిరెడ్డి మురళి రెడ్డి, కొండపల్లి మహేష్, పింగళి సామ్యూల్, మోరంపూడి పాండు, దండు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉపసర్పంచ్ మృతి చెందిన కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని వితరణ



సింగరేణి సూర్య మేజర్ న్యూస్ సింగరేణి(కారేపల్లిమే21)గ్రామపంచాయతీ మాజీ ఉప సర్పంచ్ పెద్దమ్మ బాబు అనారోగ్యంతో మృతి చెందాడు.వారి కుటుంబానికి ధశదిన కర్మలకు50 కేజీల బియ్యాన్ని మైనార్టీ జిల్లా నాయకుడు మాజీ వార్డ్ మెంబర్ షేక్ గౌసుద్దీన్ కుటుంబానికి అందజేయడం జరిగింది. అలాగే ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మృతి చెందిన మాజీ సర్పంచికి ఘనంగా నివాళులర్పించారు.వారి కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటానని భరోసా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు డొంకిన రవీందర్ ఎండి కలియుల్లా ఖాన్ ఎస్ కే అబ్దుల్వాహీద్ తెలంగాణ ఉద్యమ నాయకుడు సోమందల నాగరాజు,హమాలి సంఘం నాయకులు తురక రాంబాబు జూపల్లి వెంకన్న గోపి రామారావు విజయ్ కొడుదల కృష్ణ సద్దాం హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదకు అండగా కొనకళ్ళ



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్** పట్టణానికి చెందిన నిరుపేద వృద్దురాలు సత్యవతి గత 10 ఏండ్లుగా వెన్నుపూస వ్యాదితో రెండు కాళ్ళు చచ్చుబడి మంచానికే పరిమితం కావటంతో ,పూటగడవటం కష్టంగా మారింది. విషయాన్ని తెలుసుకున్న సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, సనాతన ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ కొనకళ్ళ సుధారాణి సత్యవతికి అండగా నిలిచారు. బుధవారం ఆమెకు నెలకు సరిపడా నిత్యవసరాలు,బియ్యం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.

## మే 25 నుండి ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు

**మే 25 నుండి 31 వరకు**
**-పరీక్షకు హాజరౌతున్న 68 విద్యార్థులు**
**-పరీక్ష కేంద్రం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం..**

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు ఈనెల 25 నుండి 31 వరకు ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు జరుగుతున్నట్లు కేజీబీవీ ప్రత్యేక అధికారిణి అజితకుమారి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షకు 68 మంది విద్యార్థులు హాజరౌతున్నట్లు ఆమె తెలిపారు. ఫస్ట్ ఇయర్ పరీక్ష ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు,సెకండ్ ఇయర్ పరీక్ష మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం5.30 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఆమె అన్నారు.



# తీన్మార్ మల్లన్నకు టిసియఫ్ మద్దతు



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**
నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల ఎం.ఎల్.సి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు తెలంగాణ సిటిజన్స్ ఫోరం మద్దతు తెలిపింది.కన్వీనర్ కృష్ణమోహన్ నాయకత్వంలో సత్తుపల్లి ఎం.ఎల్.ఏ డా. మట్టా రాగమయి దయానంద్ సమక్షంలో సంఘ ప్రతినిధులు మల్లన్నను సత్తుపల్లిలో కలిసి తమ మద్దతు తెలిపారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పలు అంశాలను వారు మల్లన్నతో చర్చించారు.317 జీఓ బాధితులకు తగు న్యాయం చేయడం, పెండింగ్‌లో ఉన్న డిఏలను విడుదల చేయించడం,ఆరోగ్య కార్డులపై ఉద్యోగులు,విశ్రాంత ఉద్యోగులకు వైద్య సదుపాయం అందేలా చూడడం తదితర ప్రధాన సమస్యలను మల్లన్న దృష్టికి తెచ్చారు.ఈ సమస్యలపై మల్లన్న స్పందిస్తూ ఎమ్మెల్సీ ఎన్నికలలో తనను గెలిపించాలనీ సమస్యల సాధనకు తాను బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిసియఫ్ నుండి కృష్ణమోహన్ ,దామోదర్ రెడ్డి, చంద్రశేఖర్, రమణ,కృష్ణయ్య, తాటి శ్రీనివాస్, కొండల్ రావు,సీతారామయ్య,మధుసూదన రాజు తదితరులున్నారు.

# ఎన్నికల విధులు, బాధ్యతలపై సెక్టార్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలి




రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వి పి గౌతమ్

ఖమ్మం, సూర్య బ్యూరో మే 22:
ఎన్నికల విధులు, బాధ్యతలపై సెక్టార్ అధికారులు పూర్తి అవగాహన కలిగివుండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా నియమించబడ్డ సెక్టార్ అధికారులకు ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎన్నికలు కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా నిర్వహించబడతాయని, ఎక్కడా చిన్న పొరపాట్లు లేకుండా, జీరో ఎర్రర్ తో ప్రక్రియ పూర్తిచేయాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు, తక్కువ ఓటర్లు కదా అనే భావన రావద్దని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలు బ్యాలెట్ పేపర్ తో జరుగుతాయని ఆయన అన్నారు. సెక్టార్ అధికారులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల సందర్శన చేసి, కనీస మౌళిక సదుపాయాల కల్పన పరిశీలించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాలల్లో ఏర్పాటుచేస్తారని ఆయన తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ సామాగ్రిని పోలింగ్ సిబ్బందితో పాటు తీసుకొని, పోలీస్ ఎస్కార్ట్ తో వారి వారి పోలింగ్ కేంద్రాలకు చేర్చాలన్నారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగించుకొని తిరిగి వారిని రిసెప్షన్ కేంద్రానికి తీసుకువచ్చే బాధ్యత సెక్టార్ అధికారులదేనని ఆయన అన్నారు. ఎన్నికల నిర్వహణ లో సెక్టార్ అధికారుల పాత్ర కీలకమని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్ సెక్టార్ అధికారుల విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సెక్టార్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్

ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- మండలం పరిధిలోని బుచ్చిరెడ్డిపాలెం గ్రామ శివారు వద్ద పేకాట స్థావరం పై ఎర్రుపాలెం పోలీసులు విశ్వసనీయ సమాచారంతో దాడి చేసి పోలీసులు మంగళవారం రాత్రి పట్టుకున్నారు. మొత్తం ఏడుగురు పేకాట ఆడే వ్యక్తులను పట్టుకో గా వారి వద్ద రూ 6,120 నగదును స్వాధీన పరుచుకున్నారు వీరిలో ముగ్గురు పరారీలో ఉన్నట్లు, దొరికిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎర్రుపాలెం ఎస్సై వెంకటేష్ తెలిపారు.

## ప్రశ్నించే గొంతుకను గెలిపించాలి



రాకేష్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెనుబల్లి మండలంలోని ప్రతి గ్రామంలో పట్టభద్రుల ఓటర్లను కలిసి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కరపత్రాలను పంచుతూ ఓటుని అభ్యర్థించారు. తెలంగాణలో అస్తిత్వాన్ని కాపాడి ప్రశ్నించే గొంతుక ఏనుగుల రాకేష్ రెడ్డికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదట ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. బుధవారం వివం బంజర గ్రామంలో బిఆర్ఎస్ మండల నాయకులు ప్రతి గ్రాడ్యుయేట్ ఓటర్నని కలిసి వాల్ పోస్టర్లు అతికించి రాకేష్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మాజీ సర్పంచ్ తేజావత్ తావు నాయక్, ప్రధాన కార్యదర్శి భూక్య ప్రసాద్, షేక్ గౌస్, మరీదు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం సత్తా మరోమారు నిరూపించాలి



నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించి ఖమ్మం సత్తా ఏంటో మరో మారు నిరూపించాలని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ కోరారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ ఇండియా కూటమి పార్టీలతో కలిసి విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ... బిజెపి బీఆర్ఎస్ ఒకటేనని ఇద్దరిలో ఎవరు గెలిచినా పట్టభద్రుల సమస్యలు పరిష్కారం కావని గత పది ఏళ్లుగా ఎన్నో అవమానాలు ఎదుర్కొవడం జరిగిందని పేపర్ లీకేజీలు, భోగస్ ఉద్యోగ నియమాకాలు బీఆర్ఎస్ పాలనలో చరిత్ర సృష్టించాయని గుర్తు చేశారు. పట్టభద్రులకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలుచున్న తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే సమస్యలు పరిష్కరించుకోవచ్చని తెలిపారు. మొట్టమొదటి ప్రాధాన్యత ఓటు కాంగ్రెస్ అభ్యర్థికి వేసి మల్లన్నను గెలిపించాలని కోరారు. అనంతరం ఆప్ పార్టీ తిరుమలరావు,సి.పి.ఎం పార్టీ యర్రా శ్రీకాంత్,సి.పి. ఐ తాటి వెంకటేశ్వర్లరావు, టి.డి.పి వద్దెం విజయ్,టి.జె. ఏ.సి పార్టీ జల్లిపల్లి రవి లు మాట్లాడుతూ ఇండియా కూటమి ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని,పట్టభద్రులు ఎంతో విజ్ఞత కలవారని, వారికి ఎవరు ప్రతినిధిగా ఉంటే న్యాయం జరుగుతుందో ఆలోచించి ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ తోనే నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతుంది అని అన్నారు. ఏ అధికారం లేనప్పుడే ప్రజా సమస్యలపై పోరాడిన నికార్సైన వ్యక్తి మల్లన్న అని అధికారం ఉంటే ప్రజా సమస్యలపై ఎంత దూరం అయిన పోగల సమర్థ నాయకుడు అని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా యువత కు అన్ని హామీలు నెరవేరేలా కృషి చేస్తా అని అన్నారు.పట్ట భద్రులు తమ అమూల్యమైన ఓటు రెండవ నెంబర్ దగ్గర 1 అని రాసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి స్కాలర్ షిప్ కి సదాశివునిపాలెం విద్యార్థులు

సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్



మండల పరిధిలోని సదాశివుని పాలెంలోని జిల్లా పరిషత్ ప్రాధమిక పాఠశాలకు చెందిన విద్యార్థినులు గుడే లాస్య,గుడే చైత్రలు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ.వి.బి కృష్ణకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయిలో జరిగిన ఎన్.ఎం.ఎం .ఎస్ 2024 పరీక్షల్లో పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న గుడే చైత్ర, గుడే లాస్యలు ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయులు అభినందనలు తెలియచేశారు.

# బ్రిలియంట్ అభ్యర్థిని గెలిపించుకోవాలి - సండ్ర

**పెనుబల్లి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం రాకేష్ రెడ్డికి ఓటు వేయాలని పట్టభద్రుల ఓటర్లకు అభ్యర్థన**



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....
ఖమ్మం, నల్గొండ, వరంగల్, పట్టభద్రుల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలని పార్టీ నాయకులకు కార్యకర్తలకు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బ్లాక్ మెయిల్ పక్కన పెట్టి బ్రిలియంట్ అభ్యర్థిని గెలిపించుకోవాలని ఆయన కోరారు. పెనుబల్లి మండలం వియ్యం బంజర గ్రామంలో మాజీ సర్పంచ్ ముఖ్య పంతులి నివాసంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రులు విజ్ఞప్తితో సరైన అభ్యర్థికి ఓటేయాలని ఏ ఒక్కరి ఒత్తిడికి గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. విద్యావంతుడైన తెలంగాణ ముద్దుబిడ్డ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన బ్రిలియంట్ అభ్యర్థి రాకేష్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించుకునే విధంగా పట్టభద్రుల ఓటర్లను అభ్యర్థించాలని అన్నారు. ఈనెల 24 న సత్తుపల్లిలో జరిగే పార్టీ నాయకుల కార్యకర్తల సమావేశానికి మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాల్గొంటారని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో పట్టభద్రులను కలిసి ఏనుగుల రాకేష్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించే విధంగా అభ్యర్థించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కనగాల వెంకటరావు, వసుమర్తి వెంకటేశ్వరరావు,భూక్య ప్రసాద్, లక్కినేని వినీల్, చెక్కిలాల లక్ష్మణరావు, కనగాల సురేష్ బాబు, లగడపాటి శ్రీను, మండదపు అశోక్ కుమార్, కొప్పుల రంగారావు, కొప్పుల గోవిందరావు, తేజావత్ తావు నాయక్, ఆళ్ల అప్పరావు, యలమర్తి శ్రీను, బెల్లంకొండ చలపతిరావు, కొత్త గుండ్ల అప్పారావు, కాక సీతారాములు, దొడ్డపునేని రవి, నరకుల్ల సత్యనారాయణ, ఎస్.కె గౌస్, గువ్వల వెంకారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పత్తి విత్తనం .. బంగారమాయే! మార్కెట్లో డీలర్ల మాయాజాలం




తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- ఫార్చ్యూన్ హైబ్రిడ్ సీడ్స్ లిమిటెడ్ వారి.వింధ్య ఏషియన్ అగ్రి జెనెటిక్స్ లిమిటెడ్ వారి.సంధ్యగోల్డ్ విత్తనాలకు అధిక డిమాండ్ ఉండటంతో ముందుగానే విత్తనాల వేట మొదలుపెట్టిన రైతులు తెల్ల బంగారం పండించే పత్తి రైతన్న విత్తనాలు దొరక్క నల్ల బజారులో మోసపోతున్నాడు. కంపెనీలు, డీలర్ల మాయాజాలంలో చిక్కి విత్తనాల కొనుగోలు దశలోనే దుకాణాల ముందు పడిగాపులు కాస్తు పడరాని పాట్లు పడరాని పాట్లు పడవలసి వస్తుంది . మార్కెట్లో డిమాండ్ ఉన్న పత్తి విత్తనాలు ఫార్చ్యూన్ హైబ్రిడ్ సీడ్స్ లిమిటెడ్ వారి వింధ్య .ఏషియన్ అగ్రి జెనెటిక్స్ లిమిటెడ్ వారి సంధ్య గోల్డ్ విత్తనాల కోసం వెళితే.. మార్కెట్లో నో స్టాక్ బోర్డు లు చూసి నిరాశకు లోనవుతున్నారు ప్రతినిత్యం శ్రమించి తెల్ల బంగారం పండించిన రైతులు మొన్నటి వరకు మార్కెట్లో ధర లేక అవస్థలు పడితే%%% ఇప్పుడు విత్తనాలు దొరక్క దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు.

**తొలకరికి ముందే రోడ్డకే పరిస్థితుల్లో రైతులు**

తెలంగాణలోని అత్యధికంగా ఉమ్మడి జిల్లాలో లక్షల ఎకరాల్లో వర్షాధారంపైనే రైతులు పత్తి పంట సాగు చేస్తున్నారు. పత్తి విత్తనాలు , ఆయా కంపెనీలు రైతుల బలహీనతలను ఆసరాగా చేసుకొని డిమాండ్ ఉన్న పత్తి విత్తనాలను కృత్రిమ కొరత సృష్టిస్తోంది. దుక్కి దున్ని భూములు చదును చేసుకుని ఉత్సాహంగా రైతులు విత్తనాల కోసం వెళితే.. మార్కెట్లో నో స్టాక్ బోర్డు లు చూసి నిరాశకు లోనవుతున్నారు. ఒక ఎకరానికి రెండు బ్యాగులు అవసరమయ్యే పత్తి విత్తనలు అసలు ఒక్కటంటే ఒక్కటి కూడ దొరక్క అవస్థలు పడుతున్నారు. ఫార్చ్యూన్ హైబ్రిడ్ సీడ్స్ వారి వింధ్య. ఏషియన్ అగ్రి జెనెటిక్ వారి సంధ్య గోల్డ్ రకం పత్తి వంగడం సాగు చేసిన రైతులు ఆశాజనకంగా దిగుబడులు సాధించారు. ఈసారి అదే కంపెనీ విత్తనాలు కావాలని రైతులు పలుమార్లు రావడంతో వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని డీలర్లు విత్తనాల కొరత ఉందంటూ ప్రత్యామ్నాయ విత్తనాలు అంటగడుతున్నారు. కావున రైతులుఫార్చ్యూన్ సీడ్స్ వారి వింధ్య. ఏషియన్ అగ్రి జెనెటిక్ వారి సంధ్య గోల్డ్ విత్తనాలను వీలైనంత తొందరగా తెచ్చుకుంటే విత్తనల కొరత నుంచి బయటపడినట్టే

**గతంలో నకిలీ విత్తనాలతో మోసం..**

గతంలో ఆర్భాట ప్రచారానికి మోసపోయి అవే కంపెనీల విత్తనాలు సాగు చేసి నకిలీ విత్తనాలతో తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చింది. ఈసారి నూటికి 80 శాతం మంది రైతులుఫార్చ్యూన్ సీడ్స్ వారి వింధ్య. ఏషియన్ అగ్రి జెనెటిక్ వారి సంధ్య గోల్డ్ పత్తి విత్తనాలు కావాలని డిమాండ్ చేస్తుండగా మార్కెట్లో దొరకని పరిస్థితి. తమ జీవితాలతో ముడిపడి ఉన్న పత్తి విత్తనాల కొనుగోళ్లలో అధికార యంత్రాంగం చొరవ తీసుకొని రైతులందరికీ నాణ్యమైన ఫార్చ్యూన్ సీడ్స్ వారి వింధ్య మరియు ఏషియన్ అగ్రి జెనెటిక్స్ వారి వారి సంధ్య గోల్డ్ విత్తనాలు అందరికి సర్దుబాటు అయ్యేలా కంపెనీ యాజమాన్యంతో మాట్లాడాలని రైతులు కోరుచున్నారు . బడా రైతులు పెద్ద మొత్తంలో పత్తి విత్తనాల బ్యాగులను కృత్రిమ కొరత సృష్టించి ఆ తర్వాత తొలకరి వానలు పడగానే రైతులకు అధికంగా ధర వసూలు చేసి అంటగట్టే అవకాశం పొంచి ఉంది.

**సీడ్ ప్రాసెసింగ్ లో ఆలస్యం..**

పత్తి విత్తన కంపెనీలు సీడ్ ప్రాసెసింగ్, జెర్మినేషన్ పరీక్షలు, ఆ తర్వాత విత్తన శుద్ధి, ప్యాకింగ్, సర్కారు అనుమతి తదితర విధివిధానాలు పాటించాల్సి ఉంటుంది. ఇవన్నీ పూర్తి చేసిన తర్వాతే విత్తనాలు బయట మార్కెట్లోకి ప్రవేశిస్తాయి. నైరుతి రుతుపవనాలు ముందస్తుగా రావడంతో రైతులు ఉరుకులు పరుగులు తీస్తున్నారు. జూన్ రెండవ వారం వరకు రైతులు ఓపిక పడితేనే మంచిది. రెండో వారంలోనే భూమిలో తేమశాతాన్ని బట్టి విత్తనాలు విత్తు కోవాలి.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

**నకిలీ విత్తనాల కట్టడికి 21 జాయింట్ టాస్క్ ఫోర్స్ బృందాలు...**
**క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ..**
**దుకాణాల్లో, ఏజెంట్లు, మధ్యవర్తుల ముసుగులో కల్తీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు నకిలీ విత్తనాల విక్రయాలలో తరచూ కేసులు నమోదైతే పీడీ యాక్ట్ అమలు అక్రమ రవాణా నియంత్రించేందుకు జిల్లా సరిహద్దులో నిఘా వ్యవస్థ పటిష్టం ...పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

ఖమ్మం, సూర్య బ్యూరో.నకిలీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హెచ్చరించారు.నకిలీ,కల్తీ విత్తనాల రవాణా, విక్రయాలను అరికట్టేందుకు వ్యవసాయ, విత్తన కార్పొరేషన్, పోలీసు బలగాలతో 21 జాయింట్ టాస్క్ ఫోర్స్ బృందాలను ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. లైసెన్స్ లేకుండా వ్యాపారం చేసిన, దుకాణాలలో, ఏజెంట్లు,మధ్యవర్తుల ముసుగులో ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయించిన తీవ్రమైన కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా నకిలీ విత్తనాల విక్రయాలలో గతంలో కేసులు నమోదైన వారిపై నిఘా వుంటుందన్నారు. తరచూ కేసులు నమోదైతే పీడీ యాక్ట్ అమలు చేస్తామని అన్నారు. ప్రధానంగా



గుర్తింపు పొందిన విత్తన దుకాణాల్లో విత్తనాలను కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. అదే విధంగా ఏ ప్రాంతంలోనైనా కచ్చితమైన కంపెనీ పేరు, బిల్లులు లేకుండా విడిగా విత్తనాలు విక్రయిస్తే వెంటనే స్దానిక పోలీస్ స్టేషన్ కు కాని, మండల వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.విత్తన డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు విక్రయించాలని, ఎవరైనా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నాసి రకం, నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదన్నారు. టాస్క్ ఫోర్స్ బృందాలు జిల్లా పరిధిలోని విత్తన ఎరువుల దుకాణాలు, గోదాముల్లో తనిఖీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. నకిలీ విత్తనాల సమస్యలను నియంత్రించేందుకు ఇప్పటికే ఇతర రాష్ట్రాల నుంచి జిల్లాలోకి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేయడంతో పాటు సమాచారం వ్యవస్థను పటిష్టం చేసినట్లు తెలిపారు. దీనికి తోడు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అక్రమ రవాణా జరిగే ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేయనున్నట్టు తెలిపారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రైతులు విత్తనాల కొనుగోలు సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించి దుకాణాదారు నుంచి రశీదు తీసుకోవాలన్నారు. నగరంతో పాటు మండలల్లో టాస్క ఫోర్స్ బృందాలు నిరంతరం పర్యవేక్షణ వుంటుందని,ఆయన అన్నారు..

# ధరణి పెండింగ్ దరఖాస్తులు ఈ నెలాఖరులోగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**



ఖమ్మం, సూర్య బ్యూరో మే 22: ధరణి పెండింగ్ దరఖాస్తులు నెలాఖరులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్ కూసుమంచి తహశీల్దార్ కార్యాలయ ఆకస్మిక తనిఖీ చేశారు. మండలానికి సంబంధించి ధరణి పెండింగ్ దరఖాస్తులు, రిజిస్ట్రేషన్ స్లాట్ ల గురించి తహశీల్దార్ ని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ధరణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టిందని, ప్రతి దరఖాస్తు పరిష్కార దిశగా చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు. కూసుమంచి మండలంలో టీఎం33, మ్యూటేషన్ తదితర అన్ని రకాల దరఖాస్తులను కలుపుకొని ధరణి లో 380 దరఖాస్తులు, 15 రిజిస్ట్రేషన్ స్లాట్ లు పెండింగ్ లో ఉన్నట్లు ఆయన అన్నారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం అతిముఖ్యగా భావించి, నెలాఖరు లోగా పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.అనంతరం కలెక్టర్ కూసుమంచి లోని పిఏసీఎస్ కల్లూరిగూడెం సందర్శించి, ధాన్య కొనుగోలు గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడ రైతులతో మాట్లాడారు. దాదాపు అందరు సన్నాలే పండించినట్లు, సన్నాలకు మంచి ధర వచ్చినట్లు రైతులు కలెక్టర్ కు తెలిపారు. లైసెన్స్ ట్రేడర్లు, మిల్లర్లు క్వింటాలుకి రూ. 2600 నుండి 2400 ఇచ్చి కొనుగోలు చేశారని రైతులు సంతోషంగా తెలిపారు. ధాన్య అమ్మకం విషయమై తమకు ఎటువంటి ఇబ్బంది కలగలేదని రైతులు అన్నారు. ఎరువుల విషయమై రైతులను అడగగా, పెరికసింగారం లో ఎరువుల పాయింట్ ఉన్నట్లు రైతులు తెలిపారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, కూసుమంచి తహసీల్దార్ సురేష్ కుమార్, అధికారులు తదితరులు ఉన్నారు.

# పాఠశాలు పునః ప్రారంభం లోగా ఏకరూప దుస్తులు అందించాలి

**కలెక్టర్ వి పి గౌతమ్**

ఖమ్మం, సూర్య బ్యూరో మే 22: పాఠశాలలు పునఃప్రారంభం నాటికి ఏకరూప దుస్తులు అందించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం



కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం, జలగం నగర్ లోని మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని సందర్శించి, ఏకరూప దుస్తుల తయారీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనారిటీ గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఏకరూప దుస్తుల అందజేతకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 248837 మంది విద్యార్థులు ఉండగా, ఇందులో 115990 మంది బాలురు, 132857 మంది బాలికలు ఉన్నట్లు ఆయన అన్నారు. 1185 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులను గుర్తించి, ఏకరూప దుస్తుల తయారీకి చర్యలు చేపట్టినట్లు ఆయన అన్నారు. విద్యార్థుల వారిగా కొలతలు తీసుకొని, మహిళా శక్తి కుట్టు కేంద్రాలకు తయారీకి అప్పజెప్పినట్లు ఆయన అన్నారు. జలగం నగర్ మహిళా కుట్టు కేంద్రం లో 19 కుట్టు మిషన్లు ఉండగా, కటింగ్ మిషన్, కాజా మిషన్, బటన్ మిషన్ లు సమకూర్చినట్లు ఆయన అన్నారు. మిషన్ల ఆపరేటింగ్ నేర్చుకొని, మరికొందరికి నేర్పాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు ఏకరూప దుస్తులు అందడంతో పాటు, స్వయం సహాయక సంఘాల వారికి ఉపాధికల్పన జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సందర్శన సందర్భంగా కలెక్టర్ స్వయం సహాయక సంఘ సభ్యులతో మాట్లాడారు. సంఘ సభ్యులు మహిళలు ఆర్థికంగా నిలద్రొక్కుకొనే విధంగా ప్రభుత్వం ఆసరా ఇస్తున్నదని అన్నారు. మహిళా సంఘాలకు ఏకరూప దుస్తుల ఆర్డర్ ఇవ్వడమే కాక, కటింగ్, కాజా, బటన్ మిషన్ల కొనుగోలుకు ప్రభుత్వం తోడ్పాటు ఇచ్చిందని, ఇది ఎంతో సంతోషకరమని అన్నారు. ప్రభుత్వ తోడ్పాటుతో ఆర్థికంగా ఎదిగి, సమాజంలో గౌరవంగా జీవనం సాగిస్తామని తెలిపారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా ఖమ్మం రూరల్ మండలం ఎంపిడివో ఎస్. కుమార్, ఏపీఎం ఎం. శ్రీనివాసరావు, సిసి బి. మోహన్ రావు, కె. శారద, అధికారులు తదితరులు ఉన్నారు.



# ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి....

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్**

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**

చింతకాని మండల స్థాయి ఎమ్మెల్సీ సన్నాహక సమావేశం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన నాగలవంచ గ్రామంలోని మాజీ సర్పంచ్ ఆలస్యం నాగమణి - బసవయ్య ఇంటి ఆవరణ నందు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఎమ్మెల్సీ ఎన్నికల మధిర ఇంచార్జి, ఖమ్మం పట్టణ అధ్యక్షులు ఎస్ కే జావిద్ నాయకులు మాట్లాడుతూ..నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ తీన్మార్ మల్లన్న ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరినారు తీన్మార్ మల్లన్న ను గెలిపించి చట్టసభలలోకి పంపిస్తే మన గొంతుకై వినిపిస్తాడు నిరుద్యోగ యువతీ యువకులకు అండగా నిలబడతారు మన సమస్యను పరిష్కార దిశగా ఆలోచించగల దిట్టైన నాయకత్వం కలిగిన నాయకుడు మన మల్లన్న అని అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గడిల పరిపాలనకు వ్యతిరేకంగా కెసిఆర్ కేటీఆర్ లను ముచ్చమటలు పట్టించి గడియ తలుపులు బద్దలు కొట్టే విధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పై ఎక్కుపెట్టిన నాయకుడు మన తీన్మార్ మల్లన్న అని అలాంటి నాయకత్వం కలిగిన నాయకుడని చట్టసభలకు పంపించి మన గొంతుకను చట్టసభలకు పంపించాలని అన్నారు. ఇండియా కూటమి బలపరిచిన నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ



అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో.. ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, జిల్లా సీనియర్ నాయకులు ఖమ్మం మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్ , మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, సిపిఐ మండల కార్యదర్శిలు , మడుపల్లి గోపాల్ రావు,అవులూరి మల్లికార్జున్ రావు, బీసీ సెల్ అధ్యక్షులు సట్టు వెంకటేశ్వర్లు, ఆలస్యం నాగయ్య, కంభం వీరభద్రం, ముత్తినేని వెంకటేశ్వర్లు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న ను గెలిపించండి: జావ్వాజి నాగరాజు



**వైరా టౌన్ సూర్య న్యూస్:-**

నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను భారీ మెజారిటీతో గెలిపించలి అని యువజన కాంగ్రెస్ నాయకులు జావ్వాజి నాగరాజు అన్నారు. బుధవారం నాగరాజు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్నను గెలిపించి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా శాసనమండలికి పంపిస్తే పట్టభద్రుల సమస్యలపై అండగా ఉండే వ్యక్తిగా తీన్మార్ మల్లన్న ఉంటాడని పట్టభద్రులు ఒక్కసారి ఆలోచించి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని నాగరాజు అన్నారు

# చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు....

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**



మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు ఎస్ కే. సైదా ఆశ దంపతుల కూమార్తె ఓణిల అలంకరణ వేడుకలో పాల్గొని పరాహన ను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్,జావిద్. ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో... చింతకాని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బందెల నాగార్జున, చింతకాని మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, జగన్నాధపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అరువురి వెంకటేశ్వర్లు, జగన్నాధపురం కాంగ్రెస్ నాయకులు తోటకూరి నరసింహారావు, తోటకూరి హరీష్, మధిర సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనిల్ కుమార్ ఏర్పుల, గంటెల కిరణ్, గామిడి ప్రసాద్, కుటుంబ సభ్యులు ఎస్ కే భాష, యాసిన్, తదితరులు పాల్గొని ఆశీర్వదించారు.

# అమ్మ ఆదర్శ పనులు వచ్చే నెల 12 లోపు పూర్తి చేయాలి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలలో చేపట్టిన పనులు వచ్చే నెల 12 లోపు పూర్తి చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం. యర్రయ్య ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయం లో బుధవారం అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పై సమీక్ష సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మండలం లోని అన్ని అమ్మ ఆదర్శ పాఠశాలలో జరిగే పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల విషయంలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఐకేపీ ఏపీయం,కమిటీ ప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. బడులు ప్రారంభం నాటికి పనులు పూర్తి చేయకుంటే తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వ లక్ష్యం ను నెరవేర్చేందుకు శరవేగంగా పనులు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో మండల విద్యా విద్యాశాఖ అధికారి విరాములు మాట్లాడుతూ విద్యార్థులకు ఏకరూప దుస్తులు సకాలంలో అందించాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పురోగతి సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఏఈఓ కోటేశ్వరరావు, దేవేందర్,ఐకెపి ఏపిఎం కె అశోక్ రాణి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ నేతల చేయూత..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మే21)మృతి చెందిన బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ నేతలు బుధవారం చేయూత,అందించారు. సింగరేణి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్దమ్మ బాబు అనారోగ్యంతో మృతి చెందటంతో ఆయన కుటుంబాన్ని పీసీసీ మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల,జిల్లా వాణిజ్యవిభాగం ఉపాధ్యక్షులు సురేందర్ మనియార్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేదరి టోనీలు పరామర్శించారు. బాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు ఆర్పించారు. ఆ కుటుంబానికి బియ్యం,రూ. 5వేలు నగదు ను అందజేశారు. భరత్‌నగర్‌కాలనీ చెందిన తొగర రాజా గృహ నిర్మాణ పనులకు వెళ్ళి ప్రమాదావశాతుత& కిందడి చేయికి విరిగింది. దీంతో పని పోక కుటుంబం ఇబ్బందులతో ఉందని తెలుసుకున్న ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్ రూ. 5వేలు నగదును అందజేశారు



. ఈకార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు ఎండీ.హనీఫ్, కాంగ్రెస్ కారేపల్లి టౌన్ అధ్యక్షులు పొలగాని శ్రీనివాస్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు తాజుద్దీన్ నాయకులు నాయకులు ఎస్‌కే.మజీద్‌పాషా, ఎండీ.యాకూబ్ అలీ, గడ్డమీది రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శనీయుడు మందడపు నాగేశ్వరావు

**- అమరజీవి కామ్రేడ్ నాగేశ్వరావు మూడవ వర్ధంతి సభలో కూనమనేని**

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

నేటి రాజకీయాలకు కామ్రేడ్ మందడపు నాగేశ్వరావు ఆదర్శనీయుడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనమనేని సాంబశివరావు అన్నారు. మండల పరిధి మల్లవరం గ్రామంలో కామ్రేడ్ మందడపు నాగేశ్వరావు 3వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అమరజీవి కామ్రేడ్ మందడపు నాగేశ్వరావు విగ్రహం వద్ద నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మడుపల్లి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సభలో కూనమనేని సాంబశివరావు మాట్లాడుతూ ,ఎర్ర జెండాతోనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. అదే ఒరవడిని మందడపు నాగేశ్వరావు అనుసరించి అందరికి మార్గదర్శకులు అయ్యారన్నారు. పేదల పక్షాన నిలబడి మల్లవరం గ్రామ ఎంపీటీసీగా గెలుపొందారున్నారు. ఈరోజు గ్రామంలో ఇన్ని వందల మందిని వర్ధంతి సభకు హాజరయ్యారంటే నాగేశ్వరావు పట్ల మీకున్న అభిమానం ఏమిటో ఈ జన సమూహాన్ని చూస్తే అర్థమవుతుందన్నారు. రాబోయే పంచాయితీ ఎన్నికల్లో మల్లవరం గ్రామ పంచాయతీ స్థానాన్ని కైవసం చేసుకోవా లన్నారు. అందుకు ప్రతి సిపిఐ కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జిమ్ములు జితేందర్ రెడ్డి, బెజవాడ రవిబాబు,తోట రామాంజనేయులు,





తాటి వెంకటేశ్వర్లు,పోటు కళావతి, అమరజీవి మందడపు నాగేశ్వరావు సతీమణి మందడపు రాణి, సిపిఐ మధిర మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు, మండల సమితి నాయకులు, మల్లవరం గ్రామ శాఖ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న గెలిపించండి దుర్గాప్రసాద్



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
ఇండియా కూటమి బలపరిచిన ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఖమ్మంజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువాళ్ళ దుర్గ ప్రసాద్ అన్నారు. బుధవారం ఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఎన్నికల ప్రచారంలో భాగంగా దుర్గాప్రసాద్ మాట్లాడారు.తీన్మార్ మల్లన్నపై కేసులు ఉన్నాయని తన పార్టీ అభ్యర్థిఎంతో నిజాయితీ పరుడని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంటున్నారని గత బిఆర్ఎస్ పార్టీ నియంత పోకడను ప్రభుత్వ అరాచకాలను తీన్మార్ మల్లన్న ప్రశ్నించినందుకే అక్రమ కేసులు బనాయించారని తెలిపారు.గత ఎన్నికల్లోనే తీన్మార్ మల్లన్న గెలిచేవాడని బిఆర్ఎస్ నాయకులు జిమ్మిక్కులు చేసి గట్టెక్కారని విమర్శించారు.అమెరికా నుండి దిగుమతి అయిన బిఆర్ ఎస్ అభ్యర్థిని ఓడించి నిత్యం ప్రజల్లో ఉండే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లన్నను గెలిపించా లన్నారు.బిఆర్ఎస్ పార్టీ వైఫల్యంతోనే ఉపఎన్నిక వచ్చిందని పట్టభద్రులంతా తీన్మార్ మల్లన్నను బలపరిచి ప్రశ్నించే గొంతుకకు పట్టం కట్టి గెలిపించాలన్నారు. బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ ఎన్నికల మధిర ఇన్చార్జ్ మహమ్మద్ జావిద్,పిసిసి సభ్యులు శీలం ప్రతాపరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, మండల నాయకులు అనుమోలు కృష్ణారావు, హనుమంతరావు,మీడియా ఇంచార్జ్ మల్లెల లక్ష్మణరావు, షేక్ ఇస్మాయిల్, కంచర్ల వెంకట నరసయ్య,శీలం వెంకటరామిరెడ్డి,యన్నం పిచ్చిరెడ్డి,శీలం అక్కిరెడ్డి,మొగిలి అప్పారావు,పురుషోత్తం రాజు,యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజీవ్ గాంధీ, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె జాన్ బాషా, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాసరావు, జంగా ప్రసాద్ రెడ్డి,పాండు రంగారావు, బుక్య శ్రీను,రామారావు, బాబురావు,బండ్ల ఆత్మప్రసాద్, వెన్నపూస కృష్ణారెడ్డి, కర్నాటి సుధాకర్ రెడ్డి, సూరంశెట్టి రాజేష్, జనార్ధన్,దేవరకొండ అనిల్ కుమార్,కొండ,గుర్రాల పుల్లారెడ్డి,రత్నబాబు,మేరీ చెన్నయ్య,షేక్ బాజీ, రోశయ్య,స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపీ అభ్యర్థి గెలుపు ఖాయం



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
ఖమ్మం-వరంగల్-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజెపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్రెడ్డి గెలుపు ఖాయమని ఆపార్టీ మండల ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ అన్నారు.మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్, బీఆర్ఎస్ లపై నిరుద్యోగులు,పట్టభద్రులు, ఉద్యోగులకు నమ్మకం లేదన్నారు.అన్ని వర్గాల పట్టభద్రులు బీజెపీ వైపు చూస్తున్నారని అన్నారు. ప్రేమేందర్రెడ్డి విజయం నల్లేరు మీద నడకే అన్నారు.ఇప్పటికే రెండు విడతలుగా ప్రచారం పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 27 న జరిగే ఎన్నికలలో మేధావులు ఆలోచించి ఓట్లు వేయాలని కోరారు. బీజెపీ కార్యకర్తలు పోలింగ్ పై విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. బీజెపీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.బీజెపీ ప్రభుత్వం కేంద్రంలో పదేళ్ల పాటు చేసిన అభివృద్ధి పనులను ఇంటింటికి వెళ్లి వివరించాలని సూచించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు మల్లెబోయిన గోవిందరావు,విస్లావత్ నాగేశ్వరరావు,కృష్ణారావు, గిరి,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు డివిజన్ సమావేశంను విజయవంతం చేయండి

### -నాచేపల్లి సొసైటీ మాజీ అధ్యక్షుడు ముత్తినేని వీరయ్య



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో గురువారం ఉదయం 10 గంటలకు మంత్రి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో జరిగే సమా వేశం ను విజయవంతం చేయాలని నాచేపల్లి సొసైటీ మాజీ అధ్యక్షుడు ముత్తినేని వీరయ్య పిలుపునిచ్చారు. మండలం లోని నాచేపల్లి లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....వరంగల్-ఖమ్మం- నల్లగొండ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జరిగే సమావేశం కు ఎన్నికల ఇంచార్జీ రఘునాథ్ యాదవ్,మువ్వా విజయ్ బాబు లు హాజరువుతున్నట్లు పేర్కొన్నారు.క ావున పాలేరు నియోజకవర్గం నుంచి పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మేధావులు ఆలోచించి ఓట్లు వేయాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## నేడే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో

### -పాలేరు నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశం...



**కూసుమంచి సూర్యా మేజర్ న్యూస్...**
వరంగల్ - ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నేపథ్యంలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో పాలేరు నియోజక వర్గ ముఖ్య నాయకుల సమావేశం ఈరోజు ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ ఎన్నికల పాలేరు నియోజక వర్గ ఇన్ చార్జ్ రఘునాథ్ యాదవ్ మువ్వా విజయ బాబు మద్దినేని బేబీ స్వర్ణ కుమారి తదితరులు హాజరు కానున్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో నిరుపేద రాలికి నిత్యావసర సరుకులు వితరణ



**ఖమ్మం, సూర్య ప్రతినిధి..**
లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఈ రోజు ది 22-5-2024న లయన్ సభ్యుల ఆర్థిక సహకారంతో కడు నిరుపేద రాలైన ఖమ్మం లోని భక్త పోతన వీధి వాస్తవ్యురాలు శ్రీమతి వేములపల్లి రాజేశ్వరి కి ఇద్దరు పిల్లలు కుమార్తె మరియు కుమారుడు వీరిద్దరు కూడా మానసిక వికలాంగులు. వీరికి మూడు నెలలకు సరిపడు నిత్యావసర సరుకులు( బియ్యం, కందిపప్పు, చింతపండు, ఉల్లిగడ్డలు, నూనె ప్యాకేట్స్, ఎండుమిర్చి, కారం, తాలింపు గింజలు, గోదుమ పిండి, బొంబాయి రవ్వ, శనగపప్పు మొదలగునవి) ఖమ్మంలో వితరణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ప్రెసిడెంటు క్రిష్ణారెడ్డి గారు మాట్లాడుతూ ఎంతో మంది వృద్దులైన నిరుపేదలైన మహిళలకు నిత్యావసర సరుకులు అందిస్తూ వారి కుటుంబ పోషణకు మరియు వారి కుటుంబ ఆర్థిక చేయూత కు మా లయన్స్ క్లబ్ తరుపున సహాయం చేయుట ఆనందంగా ఉందని అన్నారు. ఇంకా రాబోవు రోజులలో ఇటువంటి నిరువేదలైన వృద్దులకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపినారు. ఈ కార్యక్రమములో అధ్యక్షులు తల్లపురెడ్డి క్రిష్ణారెడ్డి, కార్యదర్శి వేముల హనుమంతరావు, కోశాధికారి గడిపుడి జనార్ధన్ రావు మరియు లయన్ సభ్యులు దుర్గా నాగేశ్వరరావు, సోమశేఖర్ , పెరుమాళ్ళ ఉదయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బి.జే.పి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)**
:నల్గొండ ఖమ్మం వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గెలుపు ఆకాంక్షిస్తూ ఖమ్మం నగరం లొ 334 పోలింగ్ బూత్ ఏరియాలో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి బిజెపి అభ్యర్థి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ రైల్వే బోర్డు మెంబర్ మట్టా దుర్గాప్రసాద్ రెడ్డి, బిజెపి నాయకులు గమిని చిరంజీవి, రావూరి వెంకటేశ్వర్లు, మాతంశెట్టి వెంకటరమణ , సుధాకర్ పాల్గొన్నారు

## దాతృత్వం చాటుకున్న బోడేపూడి



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండలంలోని గోవింద్రాల బంజర గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఉప్పరి నాగభూషి కుటుంబ సభ్యులను జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ అడ్వకేట్ బోడేపూడి విఠల్ రావు బుధవారం పరామర్శించి కుటుంబాన్ని ఓదార్చారు. దశదినకర్మలకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగభూషి పేదరికంలో ఉన్న విలువలకు కట్టుబడి జీవించాడని అన్నారు. ఆయన కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలు ఏ సమస్యల తనకు తెలియజేయాలని ఆ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు రాజశేఖర్, ఆదేపు బిక్షపతి, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## గుండె పోటుతో మహిళ మృత్తి (65) :



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ మే (22) :**
మండల పరిధి తాళ్ళూరు వెంకటాపురం గ్రామానికి చెందిన మోదుగు మరియమ్మ తెల్లవారు జామున గుండె పోటు తో మృతి చెందారు.ఈ మెకు కుమారులు ఇద్దరు, కుమార్తెలు 3 ఉన్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న స్తానిక పలు రాజకీయ పార్టీల నాయకులు, కల్లూరు జడ్ పీ టీ సీ సభ్యులు కట్టా అజయ్ కుమార్ చారవాని ద్వారా నివాళులు అర్పించి విషయాన్ని క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. అందులో భాగంగా నాయకులు తోటకూర శేషగిరిరావు, పోచవరం సొసైటీ అధ్యక్షులు నర్వనేని పెద్ద అంజయ్య, నర్వనేని చిన్న అంజయ్య ముదిగొండ అంజయ్య, నర్వనేని ప్రసాద్ తదిరులు ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనో ధైర్యాన్ని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తోటకూర శేషగిరిరావు, నర్వనేని పెద్ద అంజయ్య చిన్న అంజయ్య, నర్వనేని ప్రసాద్, ముదిగొండ అంజయ్య గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజెపిపై ప్రజల్లో విముఖత

### -వ్య.కా.స ఆలిండియా కార్యదర్శి బోడ వెంకట్

బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):

దేశంలో బిజెపి పరిపాలనపై దేశవ్యాప్తంగా విముఖత వ్యక్తం అవుతుందని వ్యవసాయ కార్మిక సంఘం ఆల్ ఇండియా కార్యదర్శి బోడ వెంకట్ అన్నారు. స్థానిక వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో బుధవారం జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన పార్లమెంటు ఎన్నికలకు ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు ఎన్నికలకు బిజెపి పరిపాలనపై దేశవ్యాప్తంగా ప్రజలలో మార్పు కనిపిస్తుందన్నారు. బీహార్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలలో బిజెపి పాలనా విధానాల పట్ల ఆ రాష్ట్ర ప్రజలు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారని ఆక్షేపించారు. బీజేపీ ఓడిపోవడానికి అనేక అంశాలు కారణం కాబోతున్నాయన్నారు. ముస్లింలకు, మైనార్టీలకు తాము వ్యతిరేకం కాదంటూ ఇటీవల కాలంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పదేపదే మాట్లాడుతున్నారన్నారు. బీజేపీ ప్రభుత్వ 10 సంవత్సరాల పరిపాలనలో పెట్టుబడిదారులు, కార్పొరేట్లు పెద్ద సంఖ్యలో అభివృద్ధి చెందారన్నారు. కానీ సామాన్యులు మరింత సామాన్యులు గా మారిపోయారన్నారు. బిజెపి పరిపాలనలో ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, మరోసారి అధికారంలోకి వస్తే ఆర్థిక సంక్షోభం ఏర్పడుతుందన్నారు. బిజెపిని ఓడించటం అంటే కార్పొరేట్ శక్తులను ఓడించడమేనన్నారు. ఆప్ అధినేత కేజ్రీవాల్ కు మధ్యంతర బెయిల్ ఇవ్వడం గొప్ప తీర్పు అన్నారు. ఎలక్టోరల్ బాండ్స్ నేరమని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చి న్యాయవ్యవస్థ పై



మరింత గౌరవాన్ని పెంచిందన్నారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీలు సుమారు 20 పార్లమెంటు స్థానాలు గెలవచ్చునని ఆశాభావం వ్యక్తం చేశారు. బెంగాల్లో వామపక్షాల పరిపాలన అవసరాన్ని ప్రస్తుతం ప్రజలు గుర్తిస్తున్నారని అన్నారు. సుప్రీంకోర్టు బార్ కౌన్సిల్ లో ఇండియా కూటమి అభ్యర్థి, త్రిపుర హైకోర్టు బార్ కౌన్సిల్ లో వామపక్ష అభ్యర్థి విజయం సాధించటం బిజెపి పతనానికి నాంది అన్నారు. ప్రస్తుతం ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలని, శ్రామిక వర్గాలను సంఘటితం చేయాలని, ఉత్పత్తి రంగాల వర్గాలను ఐక్యం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, నాయకులు ఎర్ర శ్రీనివాసరావు, బంధం వెంకట రాజ్యం, వత్సవాయి జానకి రాములు, తూము సుధాకర్, బంధం శ్రీనివాసరావు, పొన్నకంటి సంగయ్య, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, తన్నీరు కృష్ణార్జునరావు, కొండబోయిన నాగేశ్వరరావు, వడ్లమూడి నాగేశ్వరరావు, గద్దల రత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భూక్యా విజయ మృతి పట్ల ఎల్ హెచ్ పి ఎస్ సంతాపం



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్) :

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల సమన్వయ ( డి సి హెచ్ ఎస్ ) అధికారి డాక్టర్. బి వెంకటేశ్వర్లు సతీమణి భూక్య విజయ గురువారం తన స్వగ్రామం అంజనాపురంలో మృతి చెందారు. ఆమె కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ , ఖమ్మం లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ , మృతి చెందటం తో గ్రామం లో విషాదం నెలకొంది. ఆమె మృతి వార్త తెలియగానే లంబాడి హక్కుల పోరాట సమితి ( ఎల్ హెచ్ పి ఎస్ )రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాణోత్ బద్రు నాయక్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ సమీపంలో గల అంజనాపురం గ్రామంలో భౌతికకాయాన్ని సందర్శించి , సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆమె అంతిమ అంత్యక్రియల కార్య క్రమంలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

# తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీ తో గెలిపించాలి

### -డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):

ఈనెల 27న జరిగే వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న భారీ మెజారిటీతో గెలిపించాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పట్టభద్రులకు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో అఖిలపక్ష పార్టీలైన సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ శ్రేణులు సమన్వయ సమావేశం మండల కాంగ్రెస్ పార్టీ గాలి దుర్గారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ పట్టభద్రులకు కాంగ్రెస్ పార్టీతోనే మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కాంగ్రెస్ తోనే సాధ్యమని స్పష్టం చేశారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి అసమర్థత వలన ఎమ్మెల్సీ ఉప ఎన్నిక వచ్చిందని విమర్శించారు. పట్టభద్రులను పల్లా మోసం చేశాడని ఆక్షేపించారు. తీన్మార్ మల్లన్న ను గెలిపించి పట్ట భద్రులు తమకు అండగా తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు.ప్రశ్నించే గొంతుక సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తి, రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా మద్దతు ప్రకటించిన నిరుద్యోగుల ఆశాకిరణం తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. రాష్ట్రంలో ఏ సమస్య పట్టైనా అవగాహన కలిగి



నిరుద్యోగులకు, ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు సముచిత న్యాయం చేసే ఏకైక వ్యక్తి తీన్మార్ మల్లన్న ను మండలికి పంపితే అన్ని సమస్యలను పరిష్కరించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఈ సమాజంలో ఖమ్మం టౌన్ కాంగ్రెస్ నాయకులు జావీద్, టీపీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, డీసీసీ కార్యదర్శి బంధం నాగేశ్వరావు, సిపిఎం సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శిదొండపాటి నాగేశ్వరావు, సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు, వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరావు, భూక్య సైదా నాయక్, బండి వెంకటేశ్వర్లు, బివి నాయక్, భూక్య భద్రు నాయక్, పల్లిపాటి తిరుపతిరావు,అంతోటి వెంకటేశ్వర్లు, భాగం పాపారావు, చేబ్రోలు వెంకటేశ్వర్లు, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

### – ముఖ్య అతిదిగా మాజీ మంత్రి తన్నీరు హరీష్

### – మాజీ ఎం.ఎల్.ఏ సండ్ర వెంకటవీరయ్య



సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్

సత్తుపల్లి నియోజకవర్గ పట్టభద్రులతో గురువారం నిర్వహించనున్న సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనానికి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు సత్తుపల్లి మాజీ ఎం.ఎల్.ఏ సండ్ర వెంకటవీరయ్య. బుధవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన మండల బి.ఆర్.ఎస్ నాయకుల సమావేశంలో సండ్ర మాట్లాడుతూ రేపు జరిగే ఆత్మీయ సమ్మేళనానికి విద్యావంతులు, విద్యార్థులు, ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగులు, ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలను ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేసే విధంగా ప్రతి ఒక్కరికి ఆహ్వానం అందించాలని నాయకత్వానికి సూచించారు. విద్యావంతుడు, సేవ భావం గల వ్యక్తి, పట్టభద్రుల పక్షాన పోరాడే గొంతుకకు పట్టభద్రులు అండగా నిలవాలని, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మండల సభ కి పంపాలని కోరుతూ పట్టభద్రులను కలుసుకొని ఓట్లను అభ్యర్థించాలని తెలిపారు. 24వ తేదీన జరగనున్న సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనానికి మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు , ఆర్. ఎస్ ప్రవీణ్ కుమార్, పల్లా రాజేశ్వర్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ పక్ష నేత ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ తదితర నాయకులు హాజరవుతారన్నారు.

# అలుపెరగని శ్రామికుడు గుజ్జుల

### – మొదటి ప్రాదాన్యత ఓటు వేసి గెలిపించండి



సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్

అలుపెరగని శ్రామికుడు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని ఈ నెల 27న జరిగే ఎం.ఎల్.సి ఎన్నికలలో మొదటి ప్రాదాన్యత ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.నియోజకవర్గం ఇంచార్జ్ బాణాల లక్ష్మారెడ్డి.బుదవారం పట్టణంలోని పలు విద్యా సంస్థల యాజమాన్యాలను,బ్యాంకు ఉద్యోగులను,ప్రైవేట్ పాఠశాలల ఉద్యోగులను, మార్నింగ్ వాకర్స్ ను పట్టణ,మండల అధ్యక్షుడు పాలకొల్లు శ్రీను,నాగస్వామిల ఆద్వర్యంలో కలిసి ఓటు అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, సుదర్శన్ మిశ్రా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చిరొట్టె విత్తనాలు పంపిణీ

**సూర్య మేజర్ న్యూస్:-**
కల్లూరు మండల పరిధిలో గల రైతులు 23-05-2024 న కల్లూరు సొసైటీ,24-05-2024 న చెన్నూరు సొసైటీ 25-04-2024 న చిన్నకోరుకోండి సొసైటీ లో ఉదయం 9:00 గంటలకు రైతు వేదికల నందు సబ్సిడీ లో జీలుగులు పంపిణి చేయడం జరుగుతుందని జిలుగులు కావాల్సిన రైతులు 1. పట్టాదార్ పాసుబుక్ జీరాక్స్,2. ఆధార్ కార్డు జీరాక్స్ తీసుకొని రావాలని మండల వ్యవసాయాధి కారిణి రైతులను కోరారు.

# పెద్దమండవ గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఇంటింటి ప్రచారం



**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:-**
బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం సాయంత్రం పెద్దమండవ గ్రామంలో గ్రాడ్యుయేట్ ఓటర్స్ ను ఓటు అభ్యర్థిస్తున్న బిఆర్ఎస్ మదిర నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ఇన్చార్జి బిచ్చల తిరుమలరావు పట్టభద్రుల ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఏనుగుల రాకేష్ రెడ్డి కి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బంకా మల్లయ్య బీసీ సెల్ మండల అధ్యక్షులు తోట ధర్మారావు పెద్దమండవ నాయకులు కోడె బాబు కనగాల వెంకటేశ్వరరావు మరియు పార్టీ నాయకులు ఓటర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే వెంకట కృష్ణా రావు మృతి పట్ల మంత్రి తుమ్మల సంతాపం



**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే పెండ్యాల వెంకట కృష్ణరావు(కృష్ణ బాబు) మరణించిన విషయం తెలుసుకొన్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల వారి స్వగ్రామం దొమ్మేర వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు,నన్నపనేని రాజకుమారి,కొవ్వూరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బుప్పిడి వెంకటేశ్వరరావు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ నేతల చేయూత..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి మే21)మృతి చెందిన బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ నేతలు బుధవారం చేయూత, అందించారు. సింగరేణి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్దమ్మ బాబు అనారోగ్యంతో మృతి చెందటంతో ఆయన కుటుంబాన్ని పీసీసీ మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల,జిల్లా వాణిజ్యవిభాగం ఉపాధ్యక్షు లు సురేందర్మనియార్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేదరి టోనీలు పరామర్శించారు.

బాబు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లుఆర్పించారు. ఆ కుటుంబానికి బియ్యం,రూ. 5వేలు నగదు ను అందజేశారు. భరత్నగర్కాలనీ చెందిన తొగర రాజా గృహ నిర్మాణ పనులకు వెళ్ళి ప్రమాదావశాతుత& కిందడి చేయికి విరిగింది.దీంతో పని పోక కుటుంబం ఇబ్బందులతో ఉందని తెలుసుకున్న ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్ రూ. 5వేలు నగదును అందజేశారు. ఈకార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు ఎండీ.హనీఫ్, కాంగ్రెస్ కారేపల్లి టౌన్ అధ్యక్షులు పొలగాని శ్రీనివాస్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు తాజుద్దీన్ నాయకులు నాయకులు ఎస్కే.మజీద్పాషా,ఎండీ.యాకూబ్ అలీ, గడ్డమీది రామారావు తదితరులు పాల్గొన్నారు.

# పాలిసెట్ ఎంట్రన్స్ పోటీ పరీక్షలను సజావుగా నిర్వహించాలి... ఎంఈఓ

## -పాలిసెట్ ఎంట్రన్స్ కొరకు ఇన్విజిలేటర్లకు పలు సూచనలు చేసిన జిల్లా పాలిసెట్ కోఆర్డినేటర్ మల్యాల రామస్వామి

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
మే 24వ తేదీన జరగనున్న పాలిసెట్ ఎంట్రన్స్ కొరకు మదిరలో 2 పరీక్షా కేంద్రాలుగా టీవీఎం, సిపిఎస్ ఉన్నత పాఠశాలలు ఏర్పాటు చేసినట్టు మధిర పాలిటెక్నిక్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ జిల్లా పాలిసెట్ కో ఆర్డినేటర్ మల్యాల రామస్వామి బుధవారం తెలిపారు.మధిర లోని టీవీఎం పాఠశాలలో 220 మంది, సిపిఎస్ పాఠశాలలో 190 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానట్లు తెలిపారు.ఈ సందర్భంగా పాలిసెట్ ఎంట్రన్స్ కు ఇన్విజిలేటర్లుగా ఎంపిక చేసిన ఉపాధ్యాయుల సమా వేశంలో ఇన్విజిలేటర్ లకు పలు సూచనలు చేశారు.విద్యార్థులతో సహా ఇన్విజిలేటర్లు ఎవరు పరీక్ష కేంద్రానికి సెల్ఫోన్ తీసుకోని రాకూడదని, స్మార్ట్ వాచెస్ ధరించి రాకూడదని తెలిపారు.ముఖ్యంగా సమయపాలన పాటించాలని...

పరీక్షా సమయం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒకటిన్నర వరకు ఉన్నప్పటికీ.. ఉదయం 10 గంటలకే పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని సూచించారు. జవాబులు హెచ్ బి పెన్సిల్



తో మాత్రమే రాయవలసి ఉంటుంది. అదేవిధంగా ఫోటో ఐడెంటిటి కొరకు ఆధార్ కార్డు ని తప్పనిసరిగా తీసుకుని రావాలని విద్యార్థులకు సూచారు. వివరాల కొరకు 9010222181 నంబర్ ను సంప్రదిం చవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ కోఆర్డి నేటర్ ఎం శ్రీనివాస్, సెంటర్ అబ్జర్వర్స్ బి సురేందర్, ఎస్ కె జాన్ పాషా తో పాటు రెండు సెంటర్ల పరీక్షా నిర్వాహకులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ కాబోయే దేశ ప్రధాని

## -బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్..**
భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ గాలి వీస్తుందని ఇండియా భాగస్వామ్య పక్షాలతో కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ దేశ ప్రధాని కావడం ఖాయమని బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ అన్నారు బిజెపి కులతత్వ మతతత్వ విద్వేష రాజకీయలకు వ్యతిరేకంగా భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజలు రాహుల్ గాంధీ నాయకత్వంలో ఇండియా కూటమని గెలిపించబోతున్నారని లింగాల రవికుమార్ తెలిపారు విద్యార్థులు యువత పేద బడుగు బలహీన వర్గాలు రాహుల్ గాంధీని అభిమానిస్తున్నారని అనుసరిస్తున్నారని లింగాల రవికుమార్ అన్నారు దేశం కోసం ప్రాణాలర్పించిన నాటి ప్రధాని రాజీవ్ గాంధీ స్ఫూర్తితో సోనియా గాంధీ తన కుమారుడు రాహుల్ గాంధీ



కుమార్తె ప్రియాంక గాంధీ ముగ్గురూ కలిసి దేశ ప్రజల కోసం పరితపిస్తూ నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తున్నారని దేశంలో ప్రజలకు పేద బడుగు బలహీన వర్గాలకు సుపరిపాలన సామాజిక న్యాయం అందించేందుకు బిజెపికి వ్యతిరేకంగా పోరాడుతున్నారని లింగాల రవికుమార్ అన్నారు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర న్యాయ యాత్ర పేరుతో దేశమంతా పర్యటించి వేలాది కిలోమీటర్లు నడిచి పేద బడుగు బలహీన వర్గాలు విద్యార్థులు యువజనలు కార్మికులు రైతులు మహిళలలు అన్ని వర్గాల ప్రజల సమస్యలు తెలుసుకొని వారితో మమేకమై అండగా నిలిచారని లింగాల రవికుమార్ అన్నారు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను లక్ష్యాలను రాహుల్ గాంధీ సాధిస్తారని లింగాల రవికుమార్ ఆశాభావం వ్యక్తం